క్లుప్తంగా...

కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: గ్రీన్స్‌హిల్స్ కాలనీ 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా హబ్సిగూడ వీధి నంబర్–8లో శనివారం ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రామిరెడ్డి తెలిపారు. స్నేహనగర్, వసంత్ విహార్, బృందావన్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11కేవీ హెచ్ఎంటీ నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు హెచ్ఎంటీ నగర్ వీధి నంబర్–1 నుంచి 7 వరకు బాపూజీ నగర్, నాచారం ప్రధాన రహదారి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

పీర్జాదిగూడ ది బెస్ట్ మున్సిపాలిటీ



మేడిపల్లి: రాష్ట్రంలో ఉత్తమ మున్సిపల్ కార్పొరేషన్‌గా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నిలిచింది. నగరంలోని శిల్పారామంలో శుక్రవారం జరిగిన పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకల్లో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, క్రీడలశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేతులమీదుగా మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ, కార్పొరేటర్లతో కలిసి అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

వైభవంగా శ్రీపోచమ్మ 9వ వార్షికోత్సవం



బోడుప్పల్: పెంటారెడ్డి కాలనీలోని శ్రీపోచమ్మ ఆలయం 9వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. కార్యక్రమానికి బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహరెడ్డి హాజరై వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే అమ్మవారుగా పేరొందిందన్నారు. కార్పొరేటర్లు రాసాల వెంకటేశ్‌యాదవ్, దానగల్ల అనిత, ఆలయ చైర్మన్ దానగల్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

సుధాకర్ కుటుంబానికి పరామర్శ

అల్వాల్: యాప్రాల్‌లో నివాసముండే కాంగ్రెస్ నాయకులు సుధాకర్ కుటుంబాన్ని శుక్రవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ పరామర్శించారు. సుధాకర్ భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించింది. దీంతో సుధాకర్‌ను పరామర్శించి తనవంతు సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. పార్టీ పేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రశేఖర్, రాజలింగం, ప్రవీణ్, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఉప్పల్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా సుమన్‌శర్మ



ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గ బీజేపీ అధికార ప్రతినిధిగా సుమన్‌శర్మను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని సుమన్‌శర్మ తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ తదితరులు ఆయనను శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించారు.

గృహ కార్మికుల హక్కులను గుర్తించాలి

రామంతాపూర్: మౌంట్ ఫోర్టు సోషల్ ఇనిస్టిట్యూట్‌లో శుక్రవారం ఇళ్లలో పనిచేసే గృహ కార్మికుల అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సోషల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వర్గీస్ టేక్‌నాథ్ మాట్లాడుతూ తెలంగాణలో ఇళ్లలో పనిచేసే గృహ కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని, అదేవిధంగా వారికి ఉన్న హక్కులను అమలు చేయడానికి ప్రభుత్వం స్థానిక సంస్థలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గృహ కార్మికులతో పాటు జోత్స్న, సంధ్యారాణి, సిస్టర్ లూర్దు మేరీ, నిర్మల, జాను, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం

వార్డు కార్యాలయం ప్రారంభోత్సవంలో మేయర్ గద్వాల విజయలక్ష్మీ



రామంతాపూర్ వివేక్‌నగర్‌లో ప్రసంగిస్తున్న మేయర్ విజయలక్ష్మి



ఉప్పల్ చౌరస్తాలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు

రామంతాపూర్: స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించడానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసిందని గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ అన్నారు. శుక్రవారం రామంతాపూర్ వివేక్‌నగర్‌లో ఆమె కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోడ్లపై గుంతలు, పారిశుద్ధ్యం, దోమలు, వెలగని దీపాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరాలో అంతరాయం, కాలుష్యం తదితర సమస్యల పరిష్కారానికి సర్కిల్ జోనల్ కార్యాలయాలకు తిరగాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వార్డు కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చని అన్నారు.

వాగ్వాదం.. తోపులాట..

వార్డు కార్యాలయం ప్రారంభించేందుకు వచ్చిన మేయర్ విజయలక్ష్మి ఎదురుగానే స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నలకు చెందిన రెండు వర్గాల మధ్య తోసుకుంటూ, తిట్టుకుంటూ వాగ్వాదానికి దిగారు. మాజీ కార్పొరేటర్ భర్త ప్రోటోకాల్ పాటించకుండా అడ్డుపడుతున్నాడని కార్పొరేటర్ భర్త వెంకట్‌రావు వాదనకు దిగారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఇరు వర్గాలను మేయర్ సముదాయించి శాంతింపజేశారు. కార్యక్రమంలో వార్డు కార్యాలయం సూపరింటెండెంట్ పోచయ్య, ఈ.నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ శ్వేతశ్రీ, టీఆర్ఎస్, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ఉప్పల్ సర్కిల్ పరిధిలో..

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ పరిధిలో వార్డు కార్యాలయాల ప్రారంభ వేడుక ఘనంగా జరిగింది. జీహెచ్ఎంసీ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు ప్రారంభించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ అరుణకుమారి, ఈఈ నాగేందర్, ఏఈ, డీఈలు, జోనల్ చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

ఉప్పల్‌లో..

ఉప్పల్ డివిజన్ పరిధిలోని రాజ్‌నగర్ కాలనీలో వార్డు కార్యాలయాన్ని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

సేవలు ప్రజలకు చేరువ చేసేందుకే..

కుషాయిగూడ: ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాలను వారు ప్రారంభించారు.

సుపరిపాలన కోసమే..

మల్లాపూర్: సుపరిపాలన కోసమే జీహెచ్ఎంసీలో వార్డు కార్యాలయాలను ప్రారంభిస్తున్నట్లు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. అనంతరం వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు.

చిలుకానగర్‌లో..

చిలుకానగర్ డివిజన్‌లో బ్యాంక్ కాలనీలోని వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభ వేడుకకు స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, ప్రాజెక్టు అధికారి రమాదేవి, ఏఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో..

నాచారం భవానీనగర్ కమ్యూనిటీ హాల్‌లో వార్డు కార్యాలయాన్ని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. డీసీ శంకర్, ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ లింగరావు, జలమండలి జీఎం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తులు కాదు.. వ్యవస్థ శాశ్వతం..

కాప్రా: జవాబుదారితనం, సుపరిపాలన కోసం రాష్ట్ర ప్రభుత్వం వార్డు కార్యాలయాలు తీసుకొచ్చిందని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాప్రా సర్కిల్‌లోని ఆరు డివిజన్లలో వార్డు కార్యాలయాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. పౌరసేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వార్డు కార్యాలయాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, టీపీసీసీ కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువ కావాలనే..

అల్వాల్/గౌతంనగర్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం, వెంకటాపురం, అల్వాల్ డివిజన్లలో శుక్రవారం వార్డు కార్యాలయాలు ప్రారంభమయ్యాయి. కార్పొరేటర్లు రాజ్ జితేంద్రనాథ్, సబితకిషోర్, శాంతి శ్రీనివాస్‌రెడ్డిలు ఉపకమిషనర్, పలు విభాగాల అధికారులతో కలిసి కార్యాలయాలు ప్రారంభించారు. ప్రజలు మరింత చేరువ కావాలన్న లక్ష్యంతో వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గౌతంనగర్‌లో..

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన్‌నగర్‌లో శుక్రవారం వార్డు కార్యాలయాన్ని స్థానిక కార్పొరేటర్ మేకల సునీతయాదవ్ ప్రారంభించారు.



ఏఎస్‌రావునగర్‌లో అధికారిని కూర్చోబెడుతున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



అల్వాల్‌లో దిష్టి తీస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి



మచ్చబొల్లారంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



వెంకటాపురంలో కార్పొరేటర్ సబితకిషోర్



గౌతంనగర్ డివిజన్ మధుసూదన్‌నగర్‌లో కార్పొరేటర్ మేకల సునీతయాదవ్



చిలుకానగర్ బ్యాంక్ కాలనీలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, అధికారులు



ఉప్పల్ డివిజన్‌లో వార్డు కార్యాలయంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి



కుషాయిగూడలో చర్లపల్లి వార్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



మల్లాపూర్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



అధికారికి శుభాకాంక్షలు తెలుపుతున్న మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



నాచారంలో ఎమ్మెల్యే సుభారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి



హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్

ఘనంగా నందికొండ శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మల్లాపూర్: నాచారం డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నందికొండ శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నాచారం హెచ్ఎంటీనగర్‌లోని తన నివాసం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. యాదాద్రి దేవాలయం ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీ నరసింహచార్యులు ఆశీర్వదించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ, కో ఆర్డినేటర్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, బొంతు శ్రీదేవీ, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, ఈఎస్ఐ బోర్డు కమిటీ సభ్యులు వేముల మారయ్య, రాంబాబు, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, పావనీరెడ్డి తదితరులు పాల్గొ న్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి దంపతులు



ఆశీర్వదిస్తున్న యాదాద్రి దేవాలయం ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహచార్యులు

ప్రగతి పథంలో పట్టణం



మల్కాజిగిరి బృందావన్ గార్డెన్స్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు



కాప్రా సర్కిల్ కార్యాలయంలో పట్టణ ప్రగతిలో ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



బోడుప్పల్ పరిధిలో పట్టణ ప్రగతి వేడుకల్లో మేయర్ బుచ్చిరెడ్డి, మహిళలు



కమిషనర్, మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి చేతులమీదుగా మున్సిపల్ ప్రగతి నివేదికను విడుదల చేస్తూ..

మల్కాజిగిరి: పట్టణాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బృందావన్ గార్డెన్స్‌లో పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఘనసీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా రూ.45 కోట్లు పంపిణీ చేశామన్నారు. సుమారు రూ.2 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. కీలకమైన మౌలాలి కమాన్, ఈస్ట్ ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ పూర్తి చేశామన్నారు. ప్రజల సహకారం, అధికారుల చొరవతోనే అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ మహిళా గ్రూపులకు రూ.1.69 కోట్లు, అల్వాల్ సర్కిల్ మహిళా గ్రూపులకు రూ.80 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, సునీతాయాదవ్, మీనారెడ్డి, రాజ్యలక్ష్మి, సబితాకిషోర్, మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజు, అల్వాల్ సర్కిల్ డీసీ నాగమణి, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, నాగమణి, ఏసీపీ గజానంద్, ఎస్ఈ అనిల్‌రాజ్, నాయకులు జీఎన్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్, పిట్ల శ్రీనివాస్, రాముయాదవ్, బాబు,సత్యనారాయణ, సత్యమూర్తి, నర్సింగరావు పాల్గొన్నారు.

ఘనంగా పట్టణ ప్రగతి వేడుకలు

కాప్రా: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కాప్రా మున్సిపల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వరాష్ట్రంలో సాధించిన అభివృద్ధిని వివరించారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందిని శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు. కాప్రా సర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రసాదరావు, డీసీ శంకర్, ఈఈ హరిలాల్, కార్పొరేటర్లు స్వర్ణరాజ్, సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి, బొంతు శ్రీదేవీ, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకలు

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో శుక్రవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకలను మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ర్యాలీగా బయలుదేరి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన రహదారి వెంట సఫాయి కార్మికుల గొప్పదనాన్ని తెలియజేస్తూ పాటలు, నినాదాలతో కలిసి నడుసుకుంటూ బొమ్మక్ బాలయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగేళ్లు నగర పాలక సంస్థ పరిధిలో జరిగిన అభివృద్ధిని గురించి వివరించారు. అన్ని రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించి ఆయా విభాగాల అధికారులు, సిబ్బందిని ప్రసంశించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి విందు ఏర్పాటు చేయగా మేయర్ బుచ్చిరెడ్డి వారితో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్‌గౌడ్, బొమ్మక్ సుగుణ బాలయ్య, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో అన్ని మౌలిక సదుపాయాలు

మేడిపల్లి: పీర్జాదిగూడలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రగతి పథంలో పయనిస్తోందని మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ ప్రగతి కార్యక్రమం మేయర్, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.